

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

భావితరాల బాగు కోసమే నేను, పవన్ కల్యాణ్ కలిశాం. 20 ఏళ్ల తర్వాత ఏం జరుగుతుందో ఇప్పుడే ఆలోచించి అమలు చేస్తా. హైదరాబాద్‌ను అభివృద్ధి చేసిన ట్రాక్ రికార్డు నాదే. నష్టపోయిన రాష్ట్రాన్ని బాగు చేసిన బాధ్యత నాదే. నేను ఏం చేశాను.. జగన్ ఏం చేశారో.. సమీక్ష చేయండి. మీకు ఎవరు మేలు చేశారో బాగా ఆలోచించి ఓటు వేయాలి.

- నారా చంద్రబాబునాయుడు



## జగన్ అర్జునుడు, అభిమన్యుడు కాదు...

# భస్మాసురుడు



రాష్ట్రంలో ఎక్కడ చూసినా విధ్వంసం. తుగ్లక్ విధానాలతో అతలాకుతలం. ఐదేళ్లలో రాష్ట్రం దారుణంగా దెబ్బతినడానికి కారణం-అనుభవంలేని జగన్ పాలన. అతను అర్జునుడో అభిమన్యుడో కాదు. భస్మాసురుడు.. విధ్వంసకుడు. ఓట్లేసిన ప్రజల నెత్తిన చేతులు పెడుతున్న ఘనుడు. అందుకే 'సిద్ధం'అంటూ మీటింగ్ పెడితే వైకాపా నేతలే పారిపోతున్నారు. ఇది చాలదా? వైసీపీ భవిష్యత్ అంచనావేయడానికి.

రాష్ట్రానికి నేనేం చేశానని జగన్ అడుగుతున్నాడు. అతను కన్ను తెరవకముందే ఆంధ్ర అభివృద్ధికి బీజమేసినవాడిని. ఆ విషయం ప్రజలకూ తెలుసు. ఆ బీజాలే -ఇప్పుడు పరిపుష్ట ప్రగతిగా గోచరిస్తుంది. నేను వేసిన పునాదులపైనే రాష్ట్రాన్ని పాలిస్తున్నారు. ప్రజా జీవితాల్లో కనిపిస్తున్న మార్పే అందుకు తార్కాణం.

ఆంధ్రను ప్రపంచానికి అనుసంధానించటం కాదు, అగ్రస్థానాన నిలబెట్టే బాధ్యత తీసుకున్నా. పేదల ఆర్థిక బలోపేతమే నా అంత:కరణ అజెండా. ఆశయ సంకల్పం, నిర్మాణాత్మక ఆలోచనలతో ఆ రోజుకు చేరడం అంత కష్టం కాదు. రాష్ట్ర భవిష్యత్ కోసమే వైసీపీ నేతలకూ పిలుపునిస్తున్నా.. రా కదలి రా అని.

నెల్లూరు సభలో చంద్రబాబు ధ్వజం

2

---

15

## కౌంట్‌డౌన్ కామెంట్రీ



రాష్ట్రంలో 21మంది ఐపిఎస్‌లను బదిలీ చేస్తూ సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. త్వరలో ఎన్నికలు జరగనున్న తరుణంలో భారీగా ఐపిఎస్‌లను బదిలీ చేయడం చర్చనీయాంశంగా మారింది.

*అటుపక్కన సిట్టింగులు*
*ఇటుపక్కన బ్యూరోక్రాట్లు*
*కినుకతోటి కదులుతుంద్రు*
*తారుమారు తక్కెడమారు!!*

*అధికారపు బలుపుతోన*
*కదపగలవు ఎవరినైన*
*అదికాస్తా ఎగిరిపోతె*
*పారిపోక తప్పదన్న!!*

*సంక్షేమం నాదేనని*
*ప్రగల్భాల పలుకులు*
*సంగివలస సభ చాలు*
*ఎంచి చూడ అబద్ధాలు*

*గిమ్మిక్కులు, జిమ్మిక్కులు*
*ఎన్నిచేసే ఏమిలే..!*
*గద్దెమీద నీ ఆశలు..*
*వానలేని మబ్బులే!!*

-మహాదేవ

---

## రాష్ట్రం మొత్తం మంగళగిరివైపు చూసేలా

# అభివృద్ధిచేస్తా!




- 5 ఏళ్లు పట్టించుకోని వైసీపీ ఇప్పుడు పట్టాలపేరుతో హడావిడి
- లోకేష్ సమక్షంలో 500కు పైగా కుటుంబాలు టీడీపీలో చేరిక

5

---

## పెద్దిరెడ్డీ... నీకు వేల కోట్ల ఆస్తులు ఎక్కడవి?

- 20 ఏళ్ల క్రితం ఆయన స్థాయి ఏంటి?
- చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి ప్రత్యేక సామ్రాజ్యం
- సిఎం జగన్‌రెడ్డికి కూడా ప్రవేశం లేదు
- టీడీపీ అధికారంలోకి రాగానే అక్రమాలపై విచారణ
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య

---

జగన్ను చూసి జనం

## నవ్వుకుంటున్నారు

- గంటా

8

---

# రాష్ట్ర ప్రజలందరూ బాధితులే

- ఒక్క ఛాన్స్ అంటూ అన్నింటినీ నాశనం చేశారు
- వైసీపీని ఓడించడానికి ప్రజలు "సిద్ధం"
- అధికారంలోకి వస్తే ఏటా 4 లక్షల ఉద్యోగాలిస్తా
- వలసలు అరికట్టేలా వర్క్ ఫ్రమ్ హోమ్

3



పత్తికొండ బహిరంగ సభలో చంద్రబాబు

చైతన్యరథం

# జగన్ అర్జునుడు, అభిమన్యుడు కాదు...

# భస్మాసురుడు



- జగన్‌ను జనమే తరిమికొడతారు
- ప్రగతికాముకుడు కాదు, విఘాతకుడు
- బిడ్డ కాదు.. రాష్ట్రానికే క్యాన్సర్ గడ్డ
- ఓటుతో శస్త్రచికిత్స చేయాల్సింది మీరే
- ఐదేళ్లలో రాష్ట్రం దివాళా తీయించారు
- వైసీపీ పాలనలో అంతా బాధితులే..
- అన్న క్యాంటీన్లను మాయం చేశాడు..
- అతను పేదల ప్రతినిధి ఎలాగవుతాడు?
- బాబు ఏంచేశారని అడుగుతున్నాడు..
- నేనువేసిన బీజమే ఈనాటి అభివృద్ధి
- వైసీపీని కుప్పకూల్చేది రాష్ట్రప్రజలే..
- బాధితవర్గాలే నా స్టార్ కాంపెయినర్లు
- నెల్లూరు రా కదలిరా సభలో చంద్రబాబు

అమరావతి, చైతన్యరథం ప్రతినిధి: జగన్ అభిమన్యుడూ కాదు, అర్జునుడూ కాదు. ఓట్లేసిన ప్రజల నెత్తిన చేతులుపెట్టే భస్మాసురుడు అని చంద్రబాబునాయుడు తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. నెల్లూరులో జరిగిన రా.. కదలిరా బహిరంగ సభలో చంద్రబాబునాయుడు మాట్లాడుతూ అబద్ధాలతో ప్రజలను మోసం చేసి మరోసారి అధికారంలోకి రావడానికి జగన్మోహన్‌రెడ్డి ఆరాటపడుతున్నాడని విమర్శించారు. వైకాపా పాలనలో రాష్ట్రం పూర్తిగా దివాలా తీసిందని, ఐదేళ్లలో అందరూ బాధితులే అన్నారు. ప్రజలిచ్చిన అధికారాన్ని జగన్ దుర్వి నియోగం చేశారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ప్రజల పరిస్థితి చూస్తుంటే - అసలు ప్రభుత్వముందా? అన్న సందేహం తలెత్తుతుందన్నారు. అమర్ రాజా బ్యాటరీస్ లాంటి పరిశ్రమలు రాష్ట్రంనుంచి వెళ్లిపోయే పరిస్థితి వచ్చింది. గల్లా జయదేవ్‌లాంటి వ్యక్తులు రాజకీయాల నుంచి విరమించుకునే పరిస్థితులూ జగన్ నియంత పాలనవల్లేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాచర్ల నియోజకవర్గంలో పోలీసుల వేధింపులు భరిం చలేక దుర్గారావు అనే వ్యక్తి ఆత్మహత్య చేసు కోవడం, జగన్



రాక్షస పాలనకు నిదర్శనమన్నారు.

రాష్ట్రానికి నేనేం చేశానని జగన్ ప్రశ్నించటం.. అతని రాజకీయ అవగాహనా లేమికి నిదర్శనం. జగన్ కళ్లు తెరవకముందే రాష్ట్రంపై చంద్రబాబు మార్క్ ఉంది. ఆనాడు నేను వేసిన బీజమే.. ఈనాటి రాష్ట్రాభి వృద్ధి. ఆ విషయాన్ని ఎవర్నడిగినా చెబుతారు. నేను వేసిన ఫౌండేషన్‌పైనే అందరూ పాలించారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చింది తెలుగుదేశం పార్టీయే. ఈమాట నేను కాదు, 80దేశాల్లో నివసిస్తున్నవారు ముక్తకంఠంతో చెప్పే మాట. విభజన తర్వాత అమరావతి, పోలవరం పూర్తికి కృషిచేశాం. రాష్ట్రానికి అనేక పరిశ్రమలు తీసుకువచ్చాం. ఇదంతా జగన్ కంటికి కనిపించటం లేదా? అని ప్రశ్నించారు.

> "పేదవాడినని చెప్పుకుంటున్న జగన్.. నిజంగా పేదవాడా? తాడేపల్లి, బెంగళూరు, పులివెందుల, హైదరాబాద్, రుషికొండలో వందల కోట్లతో ప్యాలెస్‌లు కట్టుకున్నవాడు పేదవాడా? అన్న క్యాంటీన్లు తీసేసిన వ్యక్తి పేదవాడి ప్రతినిధా? జగన్ పేదవాడు కాదు, అసలైన పెత్తందారు. చంద్రన్న కానుకలు, విదేశీ విద్య, రైతుల సబ్సిడీలు తీసేసిన దుర్మార్గుడు జగన్‌రెడ్డి"



రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమలను తరిమేయడం తప్ప జగన్ సాధించిందేమిటని ప్రశ్నించారు.

### రాష్ట్రాన్ని ప్రపంచ అగ్రగామి చేస్తా

ఆంధ్రను ప్రపంచానికి అనుసంధానించటం కాదు, అగ్రస్థానాన నిలబెట్టే బాధ్యత తీసుకున్నా. పేదల ఆర్థిక బలోపేతమే నా అంతఃకరణ అజెండా. ఆశయ సంకల్పం, నిర్మాణాత్మక ఆలోచనలతో ఆ రోజుకు చేరడం అంత కష్టం కాదు. ఈ విషయంలో తెలుగు దేశం పార్టీ చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. నేడు ఎక్కడ చూసినా విధ్వంసం, తుగ్లక్ విధానాలతో రాష్ట్రం అతలాకుతలం అయ్యిందన్నారు. రేపటి పౌరుల కోసం, ఐదు కోట్ల ఆంధ్ర ప్రజల కోసమే "రా కదలి రా" పిలుపునిచ్చాం అన్నారు. జగన్‌రెడ్డి కూడా 'సిద్ధం' అంటూ సభలు పెడుతున్నారని, జగన్‌రెడ్డి సిద్ధం అనగానే వైకాపా నేతలు పారిపోతున్నారన్నారు. రాష్ట్ర భవిష్యత్ కోసం వైకాపా నేతలకూ "రా కదలి రా" పిలుపునిస్తున్నా అన్నారు.

### జగన్ ఏ రకంగా పేదవాడు?

పేదవాడని చెప్పుకుంటున్న జగన్.. నిజంగా పేదవాడా? అంటూ ప్రశ్నించారు. అన్న క్యాంటీన్లు తీసేసిన వ్యక్తి పేదవారి ప్రతినిధా? అని నిలదీస్తూ.. జగన్ పేదవాడు కాదు, పెత్తందారని దుయ్యబట్టారు. చంద్రన్న కానుకలు, విదేశీ విద్య, రైతుల సబ్సిడీలు తీసేసిన వ్యక్తి జగన్‌రెడ్డి. తనకు ఇల్లే లేదంటున్నాడు. తాడేపల్లి, బెంగళూరు, పులివెందుల, హైదరాబాద్, రుషికొండలో రూ.500 కోట్ల ప్యాలెస్‌లు కట్టుకోలేదా? అని నిలదీశారు.

ఏటా జాబ్ కేలండర్, డీఎస్సీ అని హామీ ఇచ్చి మాట తప్పాడని, వాలంటీర్లు, ఫిష్ మార్కెట్లో ఉద్యోగాలు ఇచ్చానని చెప్పడం అసలు వైఫల్యాలు దాచి మోసం చేయడమేనన్నారు. దేశంలోనే అత్యంత నిరుద్యోగమున్న రాష్ట్రంగా ఏపీ ఉందన్నారు. తన హయాంలో 99శాతం హామీలు నెరవేర్చానని జగన్ చెబుతున్నది పెద్ద అబద్ధంకాదా అని నిలదీశారు. మద్యపాన నిషేధం ఏమైంది? 9 సార్లు కరెంట్ ఛార్జీలు పెంచారు. దిశ చట్టమే లేకుండా చేశారు. ఇవేనా 99 శాతం హామీల అమలంటూ చంద్రబాబు నిలదీశారు. సొంత బ్రాండ్ల పేరిట నాసిరకం మద్యంతో జగన్ సర్కారు ప్రజల రక్తం తాగడమే కాదు, వేలాది ప్రజల ప్రాణాలు తీసిందన్నారు.

టీడీపీ-జనసేన అధికారంలోకి వస్తే ప్రతి ఒక్కరికీ ఉద్యోగమిస్తామని భరోసానిచ్చారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని, క్రమం తప్పకుండా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి ప్రభుత్వోద్యోగాలు కల్పిస్తామన్నారు. ఉద్యోగం వచ్చేవరకు యువతకు ప్రతి నెలా రూ.3వేల నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు.

### రాష్ట్రంలో ఏ వర్గం ఆనందంగా లేదు

జగన్ పాలనలో ఏ వర్గం ఆనందంగా లేదు. రైతులు, ఆక్వా రైతులు చితికిపోయారు. ఇటు ధాన్యం కొనే పరిస్థితి లేదు. అరకొర కొనుగోళ్లలోనూ కమీషన్లు. ఆక్వా రంగం సైతం కుదేలైంది. రైతులు అప్పులపాలైన రాష్ట్రాల్లో దేశంలోనే ఏపీ అగ్రస్థానంలో ఉందని, కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండోస్థానం, రైతుల ఆత్మహత్యల్లో 3వ స్థానంలో రాష్ట్రాన్ని నిలిపిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. అధికారంలోకి రాగానే -రైతాంగం, ఆక్వారంగాన్ని పునరుద్ధరించే బాధ్యత టీడీపీ-జనసేన తీసుకుంటుందని చంద్రబాబు హామీ ఇచ్చారు.

### ప్రజల బిడ్డ కాదు..

## క్యాన్సర్ గడ్డ

ప్రజల బిడ్డనని చెప్పుకుంటున్న జగన్.. ఈ రాష్ట్రానికి పట్టిన క్యాన్సర్ గడ్డని చంద్రబాబు దుయ్య బట్టారు. శస్త్రచికిత్స చేసి ఆ గడ్డను తీసేయాల్సిన బాధ్యత ప్రజల దేనన్నారు. ప్రజలు ఫ్యాన్ రెక్కలు విరిచేసి, రివర్స్ గేర్ పాలనకు రివర్స్ గిఫ్ట్ ఇచ్చే బాధ్యత తీసుకోవాలన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు జగన్ సర్కారు చేసిందేమీ లేదని, టీడీపీ హయాంలో ఆయావర్గాల ఆర్థికాభివృద్ధికి కృషి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. వైసీపీ అక్ర మాలను ప్రశ్నించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిపై వేధింపులకు పాల్పడిన విషయాన్ని గుర్తు చేశారు.

పెట్రోల్ రేట్లు దేశంలోనే అధికంగా రాష్ట్రంలోను ఉన్నాయన్నారు. ఆటో జీవనాధార వ్యక్తులు ఏడాదికి రూ.24వేలు పెట్రోల్ కోసం అదనంగా ఖర్చు చేసే పరిస్థితి వచ్చిందన్నారు. పది వేలు రిపేరు ఛార్జీలు, ఫైన్‌ల పేరిట దోపిడీతో ఆటోవాలాలను వేధిస్తున్నారు. ఒక్కో ఆటో కార్మికుడిపై అదనంగా రూ.50వేలు భారం మోపి, వాహనమిత్ర పేరిట రూ.10వేలు ఇస్తున్నారన్నా రు. పదిలక్షల మంది లబ్దిదారులుంటే, 2.6 లక్షల మందికే పథకాన్ని అమలు చేసిన విషయం గుర్తు చేశారు. ఇచ్చిన దానికంటే దోచుకుంటున్నదే ఎక్కువని, ఇదీ జగన్ దోపిడీ విధానమన్నారు. టీడీపీ పాలనలో క్లీనర్ లారీ ఓనరైతే.. జగన్‌రెడ్డి పాలనలో ఓనరు క్లీనరయ్యాడంటూ ఛలోక్తి విసిరారు.

### పట్టా పుస్తకంపై జగన్ బొమ్మా?

పట్టాదారు పాసు పుస్తకంపైనా, సర్వే రాళ్లపైనా జగన్‌రెడ్డి బొమ్మ వేసుకోవడం చూస్తుంటే పాలకుడి వెర్రి ఏస్థాయికి వెళ్లిందో అర్థమవుతుంది. ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చారు. పెండింగ్ బిల్లులతో పేద వారిని వంచిస్తున్నారు. మేం మహాప్రస్థానం పెడితే.. నేడు ద్విచక్ర వాహనాలపై మృతదేహాలను తరలించే పరిస్థితి. కాన్పుల కోసం డోలు కట్టుకుని వెళ్లే పరిస్థితి. టిడ్కో ఇళ్లను పూర్తిచేయకుండా వంచించారు. రాష్ట్రాన్ని ఇంత దారుణ స్థితికి తెచ్చిన జగన్ సర్కారును దేవుడు కూడా కాపాడలేడు.వచ్చే ఎన్నికల్లో వైసీపీ పతనం ఖాయం. జగన్‌రెడ్డి పాలనలో బాధితులంతా స్టార్ క్యాం పెయినర్లు కావాలి. ఐదు కోట్ల ప్రజలూ స్టార్ క్యాంపె యినర్లై.. జగన్ సర్కారును భూస్థాపితం చేస్తామని శప థం చేయాలని ప్రజలకు చంద్రబాబు పిలుపునిచ్చారు.







# రాష్ట్ర ప్రజలందరూ బాధితులే

- ఒక్క ఛాన్స్ అంటూ అన్నింటినీ నాశనం చేశారు
- ఎన్నికలకు ముందే యుద్ధరంగం నుంచి పరారీ
- వైసీపీని ఓడించడానికి ప్రజలు "సిద్ధంగా" ఉన్నారు
- రద్దులు, కూల్చివేతలు, దాడులు, కేసులు తప్ప ఏమీ తెలియవు
- అబద్ధాలు చెప్పడంలో పిహెచ్‌డి
- ప్రజల రక్తాన్ని తాగే జలగ జగన్మోహన్‌రెడ్డి
- అధికారంలోకి వస్తే ఏడాదికి నాలుగు లక్షల ఉద్యోగాలు
- వలసలు అరికట్టేలా వర్క్ ఫ్రమ్ హెూమ్
- పత్తికొండ 'రా..కదలి రా..' బహిరంగ సభలో చంద్రబాబు





పత్తికొండ, చైతన్యరథం: జగన్‌రెడ్డి పాలన ప్రతి ఒక్కరిని బాధించిందని, ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చి ప్రజల ను హింసిస్తున్నారని టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు.శనివారం పత్తికొండలో జరిగిన 'రా..కదలిరా..' బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ సైకో జగన్మోహన్‌రెడ్డికి పత్తికొండ సభను చూస్తే రాత్రికి నిద్ర రాదని, టీడీపీ-జనసేన కూటమి గెలుపును ఎవరూ ఆపలేరని సభను చూస్తే అర్థమవుతోందని అన్నారు. "రా కదలిరా" అంటే జనసముద్రంలా కదలి వచ్చారని, నా జీవితంలో ఇంత దుర్మార్గపు ప్రభుత్వాన్ని ఇంత వరకు చూడలేదని, జగన్‌రెడ్డికి ఎక్కువ సీట్లు కట్టబెట్టిన కర్నూలుకు వైసీపీ ఒరగబెట్టిందేమీ లేదని విమర్శించారు. సంపద సృష్టించడం చేతగాదు కానీ కన్నార్పకుండా అబద్ధాలు చెప్పడంలో పీహెచ్ డీ చేశారని, జగన్ రెడ్డి ప్రజల బిడ్డ కాదు.. క్యాన్సర్ గడ్డ అని అన్నారు. బీసీలు ఎక్కువగా ఉన్న ప్రాంతం ఇదని, బీసీలకు జగన్ రెడ్డి ఏ మాత్రం న్యాయం చేయలేదని, అన్ని పథకాలను రద్దుచేసి బీసీల గొంతు కోశారని ధ్వజమెత్తారు.

### వైసీపీని ఓడించడానికి ప్రజలు "సిద్ధంగా" ఉన్నారు

చంద్రబాబు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ "కర్నూలు నుంచి నిత్యం వలసలు వెళ్తున్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే వలసలను అరికడతాం.వెనుకబడిన వర్గాలకు చెందిన కేఈ కృష్ణమూర్తిని డిప్యూటీ సీఎం చేసిన పార్టీ తెలుగుదేశం. యనమల నుంచి అనేక మంది బీసీ నాయకులను అందించాం. బీసీలను అన్ని విధాల అదు కునే బాధ్యత తెలుగుదేశం తీసుకుంటుంది. నేడు బీసీలపై అనేక దాడులు జరుగు తున్నాయి. తన సోదరిని వేధిస్తున్నారని అడిగిన అమర్‌నాథ్ అనే వ్యక్తిని దహనం చేశారు. కనీసంవారి కుటుంబాన్ని పరామర్శించలేదు.బీసీలపై దాడులకు పాల్పడినవారిపై ఎలాంటి చర్యలు లేవు. కోడికత్తి కేసు డ్రామా మనం చూస్తున్నాం. కోడికత్తి శ్రీను ఐదేళ్ల నుంచి జైల్లో ఉన్నాడు. జగన్‌రెడ్డి బాబాయిని చంపిన వ్యక్తి రోడ్డుపై తిరుగుతున్నాడు. సిద్ధం అని సభ పెట్టారు. వైసీపీని ఓడించడానికి ప్రజలు"సిద్ధంగా"ఉన్నారు.జాబు రావాలంటే బాబు రావాలి. ఏడాదికి నాలుగులక్షల ఉద్యోగాలు ఇస్తాం. హైదరా బాద్, బెంగళూరుకు వలసవెళ్లే పనిలేకుండా వర్క్‌ఫ్రమ్ హెూం కల్పించేలా చర్యలు తీసుకుంటాం.

### మీ భవిష్యత్ ను బంగారు భవిష్యత్ చేస్తాం

ఎన్నికలకు 73రోజుల సమయంఉంది.ఎక్కడ చూసినా యువత వీరోచితంగా ముందుకు వస్తున్నారు. 73 రోజులపాటు సైకిలెక్కి, జనసేన జెండా పట్టుకుంటే మీ భవిష్యత్‌ను బంగారు భవిష్యత్ చేస్తాం. ఇండియా టుడే ఇంటర్వ్యూ చూస్తే బీకామ్ అంటే కూడా చెప్పలేని పరిస్థితిలో జగన్‌రెడ్డి ఉన్నారు. జగన్‌రెడ్డి ఎక్కడ చదివారో కూడా తెలియదు. బిల్డప్ మాత్రం ఎక్కువ, సబ్జెక్టు మాత్రం ఏమీఉండదు. మైనార్టీలను నిర్లక్ష్యం చేశారు. గతంలో ఉన్న పథకాలను రద్దుచేశారు.ముస్లింలను ఓటు బ్యాంకుగా చూస్తున్నారు.వేధింపులు భరించలేక అబ్దుల్ సలాం కుటుంబం సామూహికంగా ఆత్మహత్యకు పాల్పడ్డారు. పులివెందులలో జగన్ గెలిచి చూపించాలి. ఎన్నికలు రాక ముందే యుద్ధరంగం నుంచి పారిపోయారు. వైసీపీ తరపున పోటీ చేయడానికి అభ్యర్థులు దొరకడం లేదు. అభ్యర్థులను మారుస్తున్నారు.చెత్త ఎక్కడైనా చెత్తే. మార్చాల్సింది అభ్యర్థులను కాదు జగన్‌రెడ్డిని.

### రద్దులు, కూల్చివేతలు, కేసులు తప్ప ఏమీ తెలియవు

టీడీపీ తీసుకువచ్చిన 100సంక్షేమ పథకాలను రద్దుచేశారు. జగన్‌రెడ్డి పాలనలో నాతో సహా అందరూ బాధితులే. వంచనకు గురైన ప్రతి ఒక్కరు జగన్‌రెడ్డిని గద్దె దించడానికి సిద్ధంగా ఉన్నారు. ప్రతి ఊరిని, ఇంటిని నాశనం చేసిన వ్యక్తి జగన్‌రెడ్డి. రద్దులు, గుద్దులు, కూల్చివేతలు, దాడులు, కేసులు తప్ప జగన్ రెడ్డికి ఏమీ తెలియవు. కర్నూలును అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తాం. సోలార్ పవర్ వ్యవస్థను ముందుకు తీసుకెళ్తాం.జే-బ్రాండ్లతో నాసిరకం మద్యం తీసుకువచ్చి ప్రజల ప్రాణాలు తీస్తున్నారు.మద్యం పేరుతో ప్రజల రక్తాన్ని తాగే జలగ జగన్మోహన్‌రెడ్డి. అక్రమ ఇసుక తవ్వకాలతో వేలకోట్లు దోచేస్తున్నారు.

> ఎన్నికలకు 73రోజుల సమయంఉంది. ఎక్కడ చూసినా యువత వీరోచితంగా ముందుకు వస్తున్నారు. 73 రోజుల పాటు సైకిలెక్కి, జనసేన జెండా పట్టుకుంటే మీ భవిష్యత్‌ను బంగారు భవిష్యత్ చేస్తాం. ఇండియా టుడే ఇంటర్వ్యూ చూస్తే బీకామ్ అంటే కూడా చెప్పలేని పరిస్థితిలో జగన్‌రెడ్డి ఉన్నారు. జగన్‌రెడ్డి ఎక్కడ చదివారో కూడా తెలియదు. బిల్డప్ మాత్రం ఎక్కువ, సబ్జెక్టు మాత్రం ఏమీ ఉండదు. మైనార్టీలను నిర్లక్ష్యం చేశారు. గతంలో ఉన్న పథకాలను రద్దు చేశారు. ముస్లింలను ఓటు బ్యాంకుగా చూస్తున్నారు.

### గోదావరి నీటిని రాయలసీమను తీసుకువస్తాం

నిత్యావసర వస్తువుల ధరలు, ఆర్టీసీ ఛార్జీలు, పన్నులు పెరిగాయి. చెత్తపైనే పన్ను వేస్తున్నారు. టీడీపీ హయాంలో రాయలసీమలో అనేక సాగునీటి ప్రాజెక్టులు చేపట్టి నిధులు ఇచ్చాం. గురు రాఘవేంద్ర ప్రాజెక్టుకు రూ.1800 కోట్లు ఖర్చు పెట్టాం. డోన్, పత్తికొండలో సాగునీటి కోసం లిఫ్ట్ ఇరిగేషన్ల కోసం రూ.260 కోట్లు విడుదల చేశాం. హంద్రీ-నీవా లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా అన్ని చెరువులకు నీళ్లు ఇస్తాం.వేదావతి పూర్తిచేస్తే మెట్ట ప్రాంతాలు బాగుపడతాయి. గోదావరి నీటిని రాయలసీమను తీసుకువస్తాం. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీరిచ్చి, శ్రీశైలం ద్వారా రాయలసీమకు నీరివ్వాలనుకున్నాం. అన్నింటిని నాశనం చేశారు.

### ఓటుతో జగన్‌రెడ్డి అనే భస్మాసురుడిని వధించాలి

ఈ ప్రజలే జగన్‌రెడ్డి పతనానికి స్టార్ క్యాంపెయినర్లు. ఐదుకోట్ల మంది జగన్‌రెడ్డి బాధితులే. డ్రామాలు ఆపాలి. నిన్నటి వరకు బెదిరించారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌రెడ్డి అంతు ప్రజలు చూస్తారు.తనకు పేపర్ లేదు, టీవీ లేదని అంటున్నారు. అన్నీ అబద్ధాలే. కలియుగ భస్మాసురుడు జగన్‌రెడ్డి. ఓటుతో జగన్‌రెడ్డి అనే భస్మాసురుడిని ప్రజలు వధించాలి. మహిళలకు మహాశక్తి కార్యక్రమం తీసుకువచ్చాం. నెలనెలా ప్రతి మహిళకు రూ.1500 ఇస్తాం. తల్లికి వందనం పేరుతో ఎంతమంది పిల్లలు ఉంటే అందరినీ చదివిస్తాం. 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తాం. రైతులకు అన్నదాత కింద ఏడాదికి రూ.20వేలు ఇస్తాం. డ్రిప్ యంత్రాలతో పాటు అన్ని విధాలా రైతులను ఆదుకుంటాం. బీసీ రక్షణచట్టం తీసుకువస్తాం. సామాజిక న్యాయంచేసిన పార్టీ టీడీపీ. 95-96లో ఎస్సీల్లో వర్గీకరణ తీసుకువచ్చాం.దీంతో మాదిగలకు చాలా వరకు న్యాయం జరిగింది. కేంద్రం కూడా వర్గీకరణ చేస్తామంటోంది. టీడీపీ అధికారంలో కి వస్తే వర్గీకరణ చేసి మాదిగలకు న్యాయంచేస్తాం. మైనార్టీలనూ ఆదుకుంటాం.

కర్నూలులో వైసీపీ నేతలు అందినకాడికి దోచుకుంటున్నారు. వీళ్లకు బుద్ధి చెప్పాల్సిన అవసరంఉంది. భూములు, ఇసుక, ఎర్రమట్టి ఏదీ వదలడం లేదు. కర్నూలులో హఫీజ్‌ఖాన్ అవినీతిలో కింగ్‌ఖాన్. వక్ఫ్ భూములు కొట్టేసారు.మార్పుకు ప్రజలు సిద్ధంగా ఉంటే అభివృద్ధి చేయడానికి మేంసిద్ధంగా ఉన్నాం. కొబ్బరి కాయలు కొట్టలేనివాళ్లు కూడా నాగురించి మాట్లాడతారు. హైదరాబాద్‌ను అభివృద్ధిచేసిన ట్రాక్‌రికార్డ్ నాది. నష్టపోయిన ఏపీని బాగుచేసే బాధ్యత నాది" అని చంద్రబాబు పేర్కొన్నారు.










జగన్ ఓ బిల్డప్ బాబాయ్..
పాపం జగనెంత పేదోడంటే..
ప్యాలెస్ బతుకేగానీ, వేసుకోడానికి డ్రాయరూ లేదు.
జగన్‌కి ఏం తెలుసంటే..? అబద్ధం చెప్పడవే.
అబద్ధాల జగన్ సిద్ధం అనడమేగానీ, దేనికో అతనికీ తెలీదు.
జగన్.. ప్రజల బిడ్డ కాదు, రాష్ట్రానికి పట్టిన క్యాన్సర్ గడ్డ.

కొద్ది రోజులుగా తెలుగుదేశం అధినేత చంద్రబాబు నిర్వహిస్తున్న రా కదలిరా సభల్లో తూటాల్లా పేలుతున్న విమర్శనాత్మక ఛలోక్తులివి. రాష్ట్ర వైఫల్యాలను తన వాగ్దాటితో ఎండగడుతూనే.. పార్టీ శ్రేణుల్ని ఉత్సాహపర్చడానికి సమయస్ఫూర్తిగా చంద్రబాబు వదల్తున్న సెటైరికల్ వాగ్బాణాలు అధికారపక్షం గుండెల్లో సూటిగా దిగుతున్నాయి. అసమర్థుడి పాలనతో అధ:పాతాళానికి పోయిన ఆంధ్రకు పునరుజ్జీవం ఇచ్చే బాధ్యత నేను తీసుకుంటా. నియంత పాలనను భూస్థాపితం చేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాల్సిన బాధ్యత మీరు తీసుకోండి అంటూ చంద్రబాబు చేస్తున్న ప్రసంగాలకు ప్రజల్లో చైతన్యం వెల్లువెత్తుతోంది. ఆదివారం నెల్లూరు, పత్తికొండ సభల అనంతరం తిరుగుముఖం పట్టిన జనాలు, బాబు ఉపన్యాసానికి ఇన్‌స్పైరై చర్చించుకున్న మాట.. -ఔను. జగన్ మాట తప్పుతాడు, మడమ తిప్పుతాడు అని. ఇది చాలు.. వైసీపీ పనైపోయిందని చెప్పడానికి.









చైతన్యరథం

# రాష్ట్రం మొత్తం మంగళగిరివైపు చూసేలా అభివృద్ధిచేస్తా!

## 5 ఏళ్లు పట్టించుకోని వైసీపీ ఇప్పుడు పట్టాలపేరుతో హడావిడి

## లోకేష్ సమక్షంలో 500కు పైగా కుటుంబాలు టిడిపిలో చేరిక



మంగళగిరి: మంగళగిరిలో ఎక్కడ అధికార వైసీపీ కనపడటం లేదు, 72 రోజుల తర్వాత రాష్ట్రమంతా మంగళగిరి వైపు చూసేలా అభివృద్ధి చేసి చూపిస్తానని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరిలో వైసీపీ నుంచి టిడిపిలోకి వలసల పరంపర కొనసాగుతోంది. యువనేత పిలుపుతో ఊళ్లకు ఊళ్లు వైసీపీని వీడి టిడిపి తీర్థం పుచ్చుకుంటున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం వైసిపికి చెందిన పలువురు ప్రముఖులతోపాటు 500కు పైగా కుటుంబాలు లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరారు. వారందరికీ పసుపుకండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... 2019లో అతితక్కువ సమయం ఉండటం వల్ల మంగళగిరి ప్రజల సమస్యలు తెలుసుకోలేక పోయానని చెప్పారు. అయితే 2019లో మంగళగిరిలో ఓడిపోయాక నాలో కసి పెరిగింది, ఓడిపోయినా కూడా 29సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మంగళగిరిలో అమలు చేస్తున్నాను. గత అయిదేళ్లలో వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమీ లేదు. కనీసం ఒక్క ఇల్లు కూడా కట్టించలేదు, ఇన్ని రోజులు పట్టించుకోని వైసీపీ నాయకులు ఇప్పుడు ఇళ్లపట్టాలిస్తామని హడావిడి చేస్తున్నారు. 72రోజుల్లో రాబోయే ఎన్నికల తర్వాత మంగళగిరితోపాటు రాష్ట్రమంతా పసుపుమయం కాబోతోంది, అధికారం లోకి వచ్చాక యావత్ రాష్ట్ర ప్రజానీకం మంగళగిరివైపు చూసేలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టమొచ్చినా తాను కంటికి రెప్పలా చూసుకుంటానని లోకేష్ భరోసా ఇచ్చారు.

### టిడిపిలో చేరిన వైసీపీ కుటుంబాలు

పార్టీలో చేరిన వారిలో మంగళగిరి రూరల్ మండలం నవులూరుకి చెందిన మాజీ ఎంపిటిసి వైసీపీ నేత షేక్ హసన్‌తో పాటు 50 కుటుంబాలు, నవులూరుకి చెందిన కాంగ్రెస్ పార్టీ నేత రుద్రు శ్రీనివాస రావుతో పాటు 10 కుటుంబాలు, చిర్రావూరుకి చెందిన వైసీపీ నేత మక్కపాటి ఏసు ప్రసాద్‌తో పాటు 60 కుటుంబాలు, మంగళగిరి పట్టణం 24వ వార్డుకి చెందిన వైసీపీ నేత ఉజ్జూరి నాగేంద్రంతో పాటు 60 కుటుంబాలు, మంగళగిరి రూరల్ ఆత్మకూరుకి చెందిన వైసీపీ నేత శేలు ఫిరోజ్ నానితో పాటు 50 కుటుంబాలు, దుగ్గిరాల మండలం చింతలపూడి గ్రామానికి చెందిన మాజీ సర్పంచులు డోల శివగంట బాబు, రాయపూడి కోటేశ్వరరావుతో పాటు 10 కుటుంబాలు, ఉండవల్లికి చెందిన 30మంది మహిళా వైసీపీ కార్యకర్తలు, తాడేపల్లి టౌన్‌కి చెందిన 8వ వార్డు నుండి వైసీపీ నేతలు అనుమోలు సాంబయ్య, చింతలపూడి కిలేసమ్మతో పాటు 30 కుటుంబాలు, తాడేపల్లి టౌన్ 22, 23వ వార్డుల నుండి వైసీపీ నేతలు లాకా తిరుపతయ్య యాదవ్, లాకా కృష్ణ యాదవ్‌తో పాటు 70 కుటుంబాలు, మరో 30 ముస్లిం కుటుంబాలు, తాడేపల్లి టౌన్ 10వ వార్డుకి చెందిన వైసీపీ నేత జెట్టి శివతో పాటు 30 కుటుంబాలు, తాడేపల్లి టౌన్ 17, 20 వార్డులకు చెందిన వైసిపి నేత మహ్మద్ సలీంతో పాటు 55 కుటుంబాలు, తాడేపల్లి టౌన్ 3వ వార్డుకి చెందిన వైసీపీ నేత అన్నూరి జార్జ్, వనమా దిలీప్, ఇసుకపల్లి శ్రీను, మేడికొండ సంతోష్, అన్నూరి వివేక్‌తో పాటు 30 కుటుంబాలు, తాడేపల్లి టౌన్ 12వ వార్డుకి చెందిన వైసీపీ నేత రెడ్డి నిర్మల, బాజితో పాటు 30 కుటుంబాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త నందం అబద్దయ్య, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

























# రాజకీయాల నుండి వైదొలుగుతున్నా





- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టార్గెట్ చేశాయి
- వ్యాపారం, రాజకీయాల సమన్వయం కష్టమౌతోంది
- కొంత కాలం తర్వాత తిరిగి బలంగా వస్తా: గల్లా జయదేవ్

గుంటూరు: రాజకీయాల నుంచి వైదొలుగుతున్నట్లు గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తనను లక్ష్యంగా చేసుకున్న ప్రస్తుత పరిస్థితుల్లో మౌనంగా ఉండలేక ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. ఇలాంటి పరిస్థితి వస్తుందని ఎప్పుడూ ఊహించలేదన్న ఆయన... తాజా నిర్ణయం తాత్కాలికమేనని చెప్పారు. వనవాసం తర్వాత శ్రీరాముడు, పాండవులు వచ్చినంత బలంగా తిరిగి రాజకీయాల్లోకి వస్తానని వెల్లడించారు. రాజకీయాల నుండి వైదొలుగుతున్న సందర్భంగా పార్టీ నేతలు, కార్యకర్తలతో గుంటూరులోని శ్రీ కన్వెన్షన్ సెంటర్‌లో కృతజ్ఞతాభివందన సభ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా జయదేవ్ మాట్లాడుతూ "కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలతో ఎదురవుతున్న ఇబ్బందుల్ని చూస్తూ పార్లమెంట్లో మౌనంగా కూర్చోలేను. నా పని పూర్తిగా నిర్వర్తించలేకపోతున్నాననే భావన ఉంది. మళ్లీ పోటీ చేసినా గెలుస్తాను... కానీ,రాజకీయాల్లో ఉండకూడదని నిర్ణయం తీసుకున్నా. రెండేళ్ల క్రితం మా నాన్న వ్యాపారాల నుంచి రిటైర్ అయ్యారు. ఈ నేపథ్యంలో రెండింటినీ సమన్వయం చేసుకోవడం కష్టమవుతోంది.అందుకే రాజకీయాలను వదిలేస్తున్నా"అని అన్నారు. మనసు రాజకీయాల నుంచి దూరంగా ఉన్నట్లు చెప్పిన ఆయన... స్థానిక నాయకులు, ప్రజలను సమ్మోహనం ముందుకు వెళ్లేనట్లు పేర్కొన్నారు. "రాష్ట్ర సమస్యలు, ప్రత్యేకహోదా కోసం పార్లమెంట్‌లో పోరాడా.రాజధానిగా అమరావతికే మద్దతిస్తా. ప్రభుత్వం నుంచి బయటకి వచ్చినప్పుడు అవిశ్వాసం పెట్టాం. అవిశ్వాసంలో పార్టీ గొంతు నేనే వినిపించా. టీడీపీ దృష్టిలో ఉంచుకొని వివిధ కేసుల్లో ఈడీ నన్ను రెండు సార్లు పిలిచి విచారించింది. నా వ్యాపారాలన్నీ నిఘా పరిధిలోనే ఉన్నాయి. సీబీఐ, ఈడీ నా ఫోన్లు ట్యాప్ చేస్తున్నాయి" అని జయదేవ్ తెలిపారు.

"ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు విస్తరణకు ఇబ్బందులు కలిగాయి. దాంతో తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లో పెంచుకొన్నాం. విదేశాల్లో పరిశ్రమలను విస్తరిస్తున్నాం. రాజకీయాల్లో నుంచి వైదొలిగే పరిస్థితి వస్తుందని అనుకోలేదు. రాజకీయం, వ్యాపారం రెండు వేర్వేరని భావించాను. ప్రస్తుత పరిస్థితుల్లో రెండింటికీ న్యాయం చేయలేను. రాజకీయాలు వదిలేస్తే రావటం కష్టమే. కానీ నన్ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టార్గెట్ చేశాయి. అయినప్పటికీ తట్టుకుని నిలబడ్డాను. ఎంపీలకు ప్రత్యేక అధికారాలు లేవు. రూ.కోట్ల ఎంపీ నిధులు ఇస్తారు. ప్రాంతీయ పార్టీలో పార్టీ లైన్ ప్రకారం మాట్లాడాలి. రాష్ట్రహక్కుల కోసం పార్లమెంటులో అవిశ్వాస తీర్మానం పెట్టిన సమయంలో మాట్లాడాను. దాంతో ఈడీ అధికారులు నన్ను పిలిచి వేధించారు. అయినా నేను భయపడలేదు. నేను చేసిన పనులను గుర్తించి 2019 లో ప్రజలు రెండోసారి ఎంపీగా గెలిపించారు. అప్పుడు కూడా ప్రతిపక్ష ఎంపీగా మాట్లాడాను. అమరావతి రైతులతో ఢిల్లీ అసెంబ్లీ నిర్వహించాను. పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపారు. అమరావతి పేరును లేక చిత్ర పటంలో పెట్టేలా చేశాను. కంపెనీలు అన్నీ చట్ట పరంగా నిర్వహిస్తున్నాం. వ్యాపారం చేయాలంటే ప్రభుత్వ సహకారం తప్పనిసరి. 70 ప్రభుత్వ విభాగాల నుండి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఆ విభాగాలను ఆయుధాలుగా మార్చి నాపై ప్రయోగించారు. వ్యాపారపరంగా ముందుకు వెళ్లాలి. కోర్టుల్లో గెలుస్తా అనే నమ్మకం ఉంది. పోరాటంలో గెలిచినా యుద్ధంలో ఓడిన పరిస్థితి ఏర్పడింది" అని గల్లా జయదేవ్ భావోద్వేగంతో మాట్లాడారు.




**బాధగా ఉంది: రామ్మోహన్‌నాయుడు**

రాజకీయాల నుంచి జయదేవ్ విరామం తీసుకోవటం బాధగా ఉందని టీడీపీ ఎంపీ కె.రామ్మోహన్‌నాయుడు అన్నారు. జయదేవ్ ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉండారని, ఎన్నో అంశాలపై ఇద్దరం కలిసి పార్లమెంట్ లో మన వాణి వినిపించామని చెప్పారు. ప్రత్యేక హోదా కోసం పార్లమెంట్‌లో జయదేవ్ గొప్పగా మాట్లాడారని అన్నారు. త్వరలోనే రాజకీయాల్లోకి మళ్లీ జయదేవ్ వస్తారని ఆకాంక్షిస్తున్నానని రామ్మోహన్ నాయుడు అన్నారు.

**గల్లా తిరిగి రాజకీయాల్లోకి రావాలి: రావిపాటి సాయికృష్ణ**

జయదేవ్ ఎంపీగా గుంటూరు పార్లమెంట్‌కు అన్ని విధమైన సేవలు అందించడంతో పాటు రాజకీయాలలో తనదైన ప్రత్యేకతను గుర్తించి పార్టీ అధినాయకత్వం సహకారంతో వివిధ అవకాశాలు కల్పించారని గుంటూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ పేర్కొన్నారు. గల్లా లాంటి విద్యా సేవకులు రాజకీయ నిష్క్రమణ బాధాకరమన్నారు. చిరకాలం మా గుండెల్లో గూడు కట్టుకుంటారు అని తెలియజేస్తూ కల్పనాలేని గుంటూరు గుండె శబ్దం గల్లాకు గుర్తుగా తెలుగుయువత అధ్యక్షంలో ప్రత్యేకంగా అంతర్జాతీయ సైకత శిల్పి ఆమదాలు బాలాజీ వరప్రసాద్ గారిచే చిరకాలం గుర్తుండిపోయే విధంగా సైకత శిల్పాన్ని ఏర్పాటుచేసి అభిమానాన్ని చాటుకున్నామన్నారు. తిరిగి గల్లా అతిత్వరలో ప్రజాసేవలో పూర్తిస్థాయిలో సేవలందించేలా ముందుకురావాలని భగవంతుణ్ని ప్రార్థించారు.



## జయదేవ్ కోసం టీడీపీ తలుపులు తెరిచే ఉంటాయి

**అమరావతి రైతుల కోసం పోరాటం చేశారు**

**రాష్ట్రాభివృద్ధికి ఆయన సహకారం అవసరం: నారా లోకేష్**

గుంటూరు: రాజకీయంగా గల్లా జయదేవ్‌ను మిస్ అవుతామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. రాజకీయాలకు గుంటూరు ఎంపీ జయదేవ్ తాత్కాలికంగా విరామం ప్రకటించిన సందర్భంగా ఏర్పాటు చేసిన కృతజ్ఞతాభివందనం సభలో లోకేష్ మాట్లాడారు. అమరావతి రైతుల తరఫున పోరాటం చేసిన వ్యక్తి జయదేవ్ అని కొనియాడారు. ఆయన కోసం తెదేపా తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయన్నారు. "మేం అధికారంలో ఉన్నప్పుడు ఏనాడూ ఇంటిపైకి పోలీసుల్ని పెట్టలేదు. రైతుల కోసం పోరాటం చేసిన ఎంపీని, ఆయన సంస్థలను అధికార పార్టీ నేతలు ఎలా ఇబ్బంది పెట్టారో చూశాం. గుంటూరు టికెట్ ఎవరైనా వదులుకుంటారా? కానీ, జయదేవ్ వదులుకున్నారు. పార్టీ మారే అలవాటు తమ వంశంలో లేదని చెప్పారు. రాజకీయాలకు తాత్కాలికంగా దూరమవుతున్నా కానీ, రాష్ట్ర అభివృద్ధికి ఆయన సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆశిస్తున్నా"అని తెలిపారు.

## జగన్ అసమర్ధత వల్లే..

# అంపశయ్యపై ప్రజారోగ్యం

- ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చిన జగన్
- ప్రవేయిట్ ఆసుపత్రుల్లో అందని వైద్యం
- రోజుల తరబడి ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సి వస్తోంది
- ప్రభుత్వం చెప్పేవన్నీ అబద్ధాలే
- తెలుగు మహిళ అధికార ప్రతినిధి పాలడుగు వినీల

అమరావతి,చైతన్యరథం: పేదవారికి ఆసరాగా ఉండాల్సిన ఆరోగ్యశ్రీని జగన్ అనారోగ్యశ్రీగా మార్చాని తెలుగు మహిళ అధికార ప్రతినిధి పాలడుగు వినీల పేర్కొన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ "జగన్ అధికారంలోకి వచ్చిన ఈ నాలుగున్నరేళ్లల్లో సకాలంలో వైద్యం అందక చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారు. సీఎం సొంత జిల్లాలోనే ప్రైవేటు ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీని అమలు చేయకపోవడం దారుణం. విడుదల చేయాల్సిన నిధులను సకాలంలో విడుదల చేయకుండా లైసెన్సు లు రద్దు చేస్తామని వైసీపీ ప్రభుత్వం ప్రైవేటు ఆసు పత్రులపై బెదిరింపులకు దిగుతోంది. రోజుల తరబడి ఆసుప్రతుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు దాపురించాయి. ఆరోగ్యశ్రీ కార్డుతో ప్రయివేట్ ఆసుపత్రికి వెళితే ముందుగా మీరు డబ్బులు చెల్లించాల్సి వస్తోంది, లేదంటే రోజుల తరబడి హాస్పిటల్స్ చుట్టూ తిరగాల్సి వస్తోంది. మాటల్లో మాత్రం వెయ్యిరూపాయలు దాటితే ప్రతీదీ ఆరోగ్యశ్రీ వర్తింపజేస్తామని చెప్పి ఆఖరికి ఓపీ కూడా ప్రైవేటుగానే రాయించుకోవాల్సి వస్తోంది. జగన్‌కి మాత్రం సాక్షి పత్రికలో ఆరోగ్యశ్రీపై అబద్దపు ప్రకటనలు ఇవ్వడానికి, బ్యానర్ వార్తలివ్వటానికి ఉన్న శ్రద్ధ పేదలకు సరైన వైద్యం అందించడంపై లేదు. ఈ నాలుగున్నర సంవత్సరాల్లో ఒక కోటి నలభై లక్షల మందికి ఆరోగ్యశ్రీ విస్తరించిందంటున్నారు. 40లక్షల మందికి మేము కార్పొరేట్ వైద్యం అందించాము అని ఫేక్ స్టేట్ మెంట్ ఇచ్చారు. ఫైనాన్స్ మినిష్టర్ బుగ్గన ఇటీవల ప్రెస్ మీట్‌లలో మేం 9వేల కోట్ల రూపాయలు ఆరోగ్యశ్రీకి ఖర్చు పెట్టామంటున్నారు. నిజంగానే మీరు ఆరోగ్యశ్రీకి అన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టివుంటే 12వందల కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్ ఉన్నాయని చెప్పి నెట్ వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ పదే పదే మీకు నోటీసులు ఎందుకిస్తోంది? నెట్‌వర్క్ ఆసుపత్రుల యాజమాన్యానికి బకాయిలు చెల్లించకపోవడంతో సేవలు పూర్తిగా నిలిపివేశారు. సంవత్సరాదాయం 5 లక్షల వరకు ఉన్న వారికి ఆరోగ్యశ్రీ కార్డులో ఉన్న అన్ని సదుపాయాలు అమలు జరుగుతాయని అంటున్నారు కానీ ఆచరణలో జరగడం లేదు. అత్యవసర సమయాల్లో మధ్యతరగతి ప్రజలు ప్రైవేటు ఆసుపత్రుల్లో బయట అప్పులు చేసి వైద్యం చేయించుకోవాల్సిన దుస్థితికి జగన్ తీసుకొచ్చారు. 3,255 జబ్బుల ఆరోగ్యశ్రీ కిందికి వస్తాయని అబద్దాలు చెబుతున్నారు. కానీ మెడికల్ ప్రొసీజర్‌లు కూడా జత చేశారు. ఆరోగ్యశ్రీకి కేంద్రం ఇస్తున్న నిధులను కూడా దారి మళ్లించారు.

> "నిజంగానే మీరు చెప్పినట్లు ఆరోగ్యశ్రీకి వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టివుంటే 1200 కోట్ల రూపాయల బిల్లులు ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయి? నెట్ వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ పదే పదే మీకు నోటీసులు ఎందుకిస్తున్నారు? ఆసుపత్రుల యాజమాన్యాలకు బకాయిలు చెల్లించకపోవడం వల్లే గత మూడు రోజులుగా వైద్య సేవలను నిలిపివేశారు."



### హెల్త్ ఇండెక్స్‌లో దిగజారిన రాష్ట్రం

అంబులెన్స్ సర్వీసుల్లో రూ.370 కోట్లు అవినీతి జరిగింది. ప్రైమరి హెల్త్ సెంటర్లను నిర్వీర్యం చేసి ఫ్యామిలీ డాక్టర్‌లు, ఆరోగ్య సురక్ష అని పేరు మార్చి తూట్లు పొడుస్తున్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం పేదవారికి మెరుగైన వైద్యం కోసం 33 పథకాలను అమలు చేస్తే జగన్ ప్రభుత్వం వాటిని రద్దు చేసింది. గవర్నమెంటు హాస్పిటల్స్ నిర్వహణలో పూర్తిగా ప్రభుత్వం విఫలమైంది. మౌలిక సదుపాయాలు కల్పించడంలో కూడా పూర్తిగా వైసీపీ ప్రభుత్వం విఫలమైంది. నీతి ఆయోగ్ హెల్త్ ఇండెక్స్‌లో గత చంద్రబాబు హయాంలో ఏపీ 4వ స్థానంలో ఉండగా.. జగన్ ప్రభుత్వ హయాంలో అది కాస్త 10 వ స్థానానికి పడిపోయింది. సోషియల్ ప్రోగ్రెస్ ఇండెక్స్ ఇచ్చిన రిపోర్టు ప్రకారం పేదలకు ప్రాథమిక వైద్యం అందించటంలో జగన్ పాలనలో ఏపీ 23వ స్థానానికి పడిపోయింది. 15వ ఆర్థిక సంఘం 2023-24 సంవత్సరానికిగాను 514 కోట్లు ఆరోగ్యశ్రీ కింద రిలీజ్ చేస్తే జగన్మోహన్ రెడ్డి మాత్రం రూ.25 కోట్లు కేటాయించి చేతులు దులుపుకున్నారు. జగన్‌కు పబ్లిసిటీ పిచ్చి ఎక్కువ. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకానికి కూడా తన ముఖ చిత్రం ప్రచురించడం జగన్‌కు ఉన్న పబ్లిసిటీ పిచ్చిని స్పష్టం చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖకు రావాల్సిన రూ.15 వందల కోట్లు ఆపేస్తామని హెచ్చరించినా జగన్‌లో చలనం లేదు. 104, 108 సర్వీసులను జగన్మోహన్ రెడ్డి నిర్వీర్యం చేశారు. కేంద్రం పీఎంజేవై కింద ఇచ్చే 60 శాతం నిధులను కూడా జగన్‌రెడ్డి దారి మళ్లించాడు. చంద్రబాబునాయుడు హయాంలో బాలింతలకు, గర్భిణీలకు, చిన్నారులకు పౌష్టిక ఆహారం అందించేందుకు తీసుకొచ్చిన తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్, ఎన్టీఆర్ బేబీ కిట్స్, బాలామృతం, గోరుముద్ద, అన్నా అమృత హస్తం, మహాప్రస్థానం వంటి బృహత్తర పథకాలను జగన్ రద్దు చేశాడు. జగన్ అధికారంలోకి వచ్చాక కరెంటు కోతలు అధికమయ్యాయి. వీటి వల్ల సెల్ ఫోన్ లైట్లతో, టార్చ్ లైట్ల వెలుగుల్లో సర్జరీలు చేసిన సంఘటనలు జగన్ హయాంలోనే జరిగాయి.

### మీ నిర్వాకం వల్లే ఆసుపత్రులలో పసిబిడ్డల బలి

ఆసుపత్రుల్లో సరైన మౌలిక వసతులు, సదుపాయాలు అందించడంలో జగన్ విఫలమయ్యాడనటానికి డెలివరి వార్డుల్లో ఒకే బెడ్‌ను ఇద్దరు బాలింతలకు కేటాయించడం నిదర్శనం. గవర్నమెంటు అసుప్రతుల్లో ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఐసీయూ వార్డుల్లో ఎలుకలు చేరి ఒక బిడ్డ మృతికి కారణమయ్యాయి. ఇందతా వైసీపీ ప్రభుత్వ వైఫల్యమే. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సిబ్బంది కొరత కారణంగా స్వీపర్లతో, హెల్పర్లతో రోగులకు వైద్యం చేయించడం బాధాకరం. కిడ్నీలు, హార్ట్, లివర్ ట్రాన్స్‌లెంటేషన్ లాంటి సర్జరీలను నిర్వీర్యం చేస్తున్నారు. న్యూరో ఆసుపత్రుల్లో న్యూరాలజీకి సంబంధించిన రోగాలకు ఆరోగ్యశ్రీ వర్తించదని చెబుతున్నారు. టీడీపీ హయాంలో వీటికి ప్రాధాన్యత ఇచ్చారు. వీటితోపాటు టీడీపీ హయాంలో 6లక్షలయ్యే కాంక్లియర్ ఇన్ ప్లాంటేషన్, 3.5లక్షలయ్యే కిడ్నీ ట్రాన్స్ ప్లంటేషన్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద వర్తింపజేశారు. క్లయిమ్ అయిన వెంటనే 70శాతం నిధులు విడుదల చేసేవారు. కాని ఇప్పుడు నిధుల లేమి కారణంగా ఈ సేవలు రోగులకు అందక ఇబ్బంది పడుతున్నారు. ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజని ఏనాడైనా ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆసుపత్రులను సందర్శించారా? ఏజెన్సీ ప్రాంతాల్లో సరైన సమయానికి నాణ్యమైన వైద్యం అందక, కనీస మౌలిక సదుపాయాలు లేక అనేకమంది రోగులు ప్రాణాలు వదులుతున్నారు.

చంద్రబాబు ప్రభుత్వ హయాంలో ఎయిమ్స్ లాంటి ప్రతిష్టాత్మకమైన సంస్థలను తెచ్చారు. జగన్ ప్రభుత్వ హయాంలో మాత్రం పేదల వైద్యాన్ని గాలికి వదిలేశారు. ఖచ్చితంగా రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమే. అప్పుడే ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందుతుంది" అని వినీల భరోసా నిచ్చారు.

## పెద్దిరెడ్డి అక్రమాలకు నన్ను బలి చేశారు

### వైసీపీపై సత్యవేడు ఎమ్మెల్యే ఆగ్రహం

సత్యవేడు, చైతన్యరథం: చిత్తూరు జిల్లా సత్యవేడు వైకాపా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సొంత పార్టీపైనే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలో ఎస్సీలకు సరైన గౌరవం లేదని మండిపడ్డారు. సత్యవేడు నియోజకవర్గ ఆత్మీయ సమావేశాన్ని మంత్రి పెద్దిరెడ్డి ఇంట్లో నిర్వహిస్తారా? అని ప్రశ్నించారు. "నాకు ఇష్టం లేకపోయినా తిరుపతి ఎంపీ స్థానం ఇన్‌ఛార్జిగా ప్రకటించారు. చెవిరెడ్డి,కరుణాకర్‌రెడ్డి,రోజా స్థానాల్లో ఇలా ప్రకటించగలరా?" అని నిలదీశారు. సత్యవేడులో మంత్రి పెద్దిరెడ్డి అక్రమ ఇసుక తవ్వకాలకు పాల్పడుతున్నారని ఆరోపించిన ఆయన... అక్రమాలన్నింటినీ తనపై నెట్టేసి... నియోజకవర్గం నుంచి నన్ను తప్పించారని ఆవేదన వ్యక్తం చేశారు. "1989లో మోటారు సైకిల్‌పై తిరిగిన పెద్దిరెడ్డి ఆస్తులు ఇప్పుడు ఎంత? మాజీ మంత్రి చెంగారెడ్డిని అడిగితే ఆయన అప్పటి ఆస్తుల గురించి చెబుతారు. నాకు ఎమ్మెల్యే టికెట్‌రాకుండా చేసింది పెద్దిరెడ్డే. ఇటీవల సీఎం నన్ను పిలిపించారు. అన్నా... మీరు ఎంపీగా పోటీ చేయాలన్నారు. నేనేం తప్పు చేశా. ఎంపీగా ఎందుకు పంపుతున్నారని అడిగా. ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకపోవడానికి రెండు కారణాలు చెప్పాలని అడిగా" అని ఆదిమూలం అన్నారు. "రాష్ట్రంలోని 115 స్థానాల్లో సత్యవేడు ప్రశాంతంగా ఉంది. అధికార, విపక్ష నేతల్లో ఎవరిపైనా కేసులు నమోదు కాలేదు. ఎవరిపై ఫిర్యాదులు వచ్చినా డీఐజీతో చెప్పి రాజీ చేయించాను. నియోజకవర్గం ప్రశాంతంగా ఉండేందుకు పాటుపడ్డాను. నాకు ఇష్టం లేకపోయినా తిరుపతి ఎంపీగా వెళ్లాల్సిందే అన్నారు. రెండు నెలలుగా ఈ అంశంపై హింస పెట్టారు. ఎంతో బాధపడ్డాను" అని ఆదిమూలం మీడియా ఎదుట వాపోయారు.



## మృతదేహంతో వెల్దుర్తి పోలీస్ వద్ద బైఠాయింపు

వెల్దుర్తి, చైతన్యరథం: పల్నాడు జిల్లా వెల్దుర్తి పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఎస్ఐ వేధింపుల కారణంగా మండలంలోని బంగారు పెంట గ్రామానికి చెందిన మత్స్యకారుడు దుర్గారావు(40) ఆత్మహత్య చేసుకున్నాడు. అతని మృతదేహంతో కుటుంబ సభ్యులు, బంధువులు, తెలుగుదేశంపార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి... పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించి ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆందోళనకారులు భారీగా చేరుకోవడంతో స్టేషన్ వైపు వాహనాలు రాకుండా పోలీసులు అడ్డుకున్నారు.



## భీమిలి సభలో క్రైస్తవులను అపహాస్యం చేసిన సిఎం జగన్ : జవహర్

కొవ్వూరు, చైతన్యరథం: భీమిలి సభలో సీఎం జగన్ శిలువ గుర్తుపై నడిచారని, ఎన్నికల్లో వైసీపీకి అది శాపంగా మారుతుందని టీడీపీ నేత కేఎస్ జవహర్ అన్నారు. తన చర్యలతో సీఎం జగన్ క్రైస్తవులను అపహాస్యం చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏసు క్రీస్తు శిలువను మోశాడని, కానీ జగన్ శిలువపై నడిచాడని, వచ్చే ఎన్నికల్లో జగన్ ఓడిపోవడం ఖాయమని జవహర్ వ్యాఖ్యానించారు. భీమిలి సభలో శిలువ ఆకృతిలో ఒక ర్యాంప్ ను ఏర్పాటు చేశారని, ఆ ర్యాంప్ పై జగన్ నడిచారని వివరించారు. బైబిల్ లో ఉన్న 10 ఆజ్ఞలను జగన్ అతిక్రమించారని ఆరోపించారు. భీమిలి సభ జగన్ అహంకారానికి నిదర్శనంలా నిలిచిందని అన్నారు.



# ఎన్నికలకు కాదు... జైలుకు సిద్ధంగా ఉండు జగన్

**రాజమహేంద్రవరంలో రా.. కదిలిరా సభ ఏర్పాట్లను పరిశీలించిన ప్రత్తిపాటి**



చిలకలూరిపేట (చైతన్యరథం): [illegible]

# పల్లె ప్రజలే జగన్‌ని ఇంటికి పంపుతారు

- గ్రామాల్లో కనీసం రోడ్లు, కల్వర్టులు నిర్మించలేకపోతున్నారు
- ఈ ఐదేళ్లలో ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదు
- టీడీపీ అధికారంలోకి వచ్చాక పల్లె సమస్యలకే మొదటి ప్రాధాన్యం
- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్



ధర్మవరం (చైతన్యరథం): [illegible]

# జగన్ రెడ్డిని ఓడించేందుకు జనం సిద్ధం : బత్యాల

## కురుక్షేత్ర ధర్మ యుద్ధంలో టీడీపీ, జనసేన గెలుపు ఖాయం



రాజంపేట (చైతన్యరథం): [illegible]

# ప్రజా సంక్షేమం కోసం కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో మహా చండీ హోమం

## పాల్గొన్న టీడీపీ నేతలు, వర్ల కుమార్ రాజా



మచిలీపట్నం (చైతన్యరథం): [illegible]

# వైసీపీ పని అయిపోయింది : బి.వి జయనాగేశ్వరరెడ్డి



ఎమ్మిగనూరు (చైతన్యరథం): [illegible]

చైతన్యరథం

# పోలీసుల వేధింపులు తాళలేక టీడీపీ కార్యకర్త ఆత్మహత్య

- రక్షణ ఇవ్వాల్సిన పోలీసుల వల్లే అమాయకుల ప్రాణాలు పోయే పరిస్థితి
- దుర్గారావు మృతి పట్ల అధికారులు సమాధానం చెప్పాలి
- మృతుడి కుటుంబానికి అండగా పార్టీ..
- పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

న్నారు.



పల్నాడు (చైతన్యరథం): వెల్దుర్తి మండలం బంగారుపెంట తండాకు చెందిన టీడీపీ కార్యకర్త దుర్గారావు పోలీసులు వేధింపులు తాలలేక ఇంట్లో ఉరి వేసుకొని అత్మహత్య పాల్పడడం బాధాకరమని, వెల్దుర్తి పోలీసుల వేధింపులను పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, దుర్గారావు మృతి పట్ల పోలీసులు సమాధానం చెప్పాలని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ అంజనేయులు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో చెరుకుగా పనిచేస్తున్న దుర్గారావు అధికార వైసీపీ టార్గెట్ చేసి పోలీసులను అడ్డంపెట్టుకొని అక్రమ మద్యం కేసు బనాయించారని అన్నారు. టీడీపీ కార్యకర్త దుర్గారావుపై అక్రమ మద్యం కేసు పరాయించడం జరిగిందని, బాధితుడు హైకోర్టు ద్వారా ముందస్తుబేలు పొంది ఉన్నారని తెలిపారు. అయినప్పటికీ దుర్గారావు టీడీపీని వదిలి వైసీపీలో చేరాలని కొన్ని నెలలుగా వెల్దుర్తి ఎస్సై ద్వారా వైసీపీ నాయకులు ఒత్తిడికి గురి చేశారని అన్నారు. పార్టీని వీడేది లేదని నిరాకరించడంతో కక్ష కట్టి అక్రమ మద్యం కేసు బనాయించి వేధించడం దుర్మార్గమ పోలీసుల వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడిన దుర్గారావు మృతికి పోలీసులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రక్షణ ఇవ్వాల్సిన పోలీసుల వల్లే ప్రాణాలు పోయే పరిస్థితుల్లోకి రాష్ట్రాన్ని తీసుకువెళ్లారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దుర్గారావు బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# టీడీపీ హయాంలోనే బీసీలకు పెద్దపీట

## జయహో బీసీ సదస్సులో ఎమ్మెల్యే వేగుళ్ళ



మండపేట (చైతన్యరథం): బీసీలను నమ్మించి గద్దెనెక్కిన జగన్మోహన్‌రెడ్డి వారిని అన్ని విధాలుగా అణగదొక్కి ద్రోహం చేశాడని శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట మండలం, చినద్వారపూడి గ్రామంలో "బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారంటీ" కార్యక్రమంలో ఆదివారం ఎమ్మెల్యే పార్టీ శ్రేణులతో కలసి క్లస్టర్ 1లో యూనిట్ 2లో ఇంటింటికీ పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. పూలమాలలు, దుశ్శాలువాలతో సత్కరించారు. అడుగడుగునా నీరాజనాలు పలికారు. అనంతరం బి.సి సాధికారిక కమిటీ కన్వీనర్ చింతపల్లి రామకృష్ణ ఆధ్యక్షతన జరిగిన "జయహో బీసీ" సదస్సులో శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి లక్షల కోట్లు దోచుకున్న మేక వన్నె పులి అని ప్రజలకు తెలిసిపోయిందన్నారు. ప్రజల్లో మార్పు వచ్చిందని తెలిసి ఓటమి భయంతో దేవునిపై భారమని చెప్పడం ప్రజలకు తేటతెల్లమైందన్నారు. ఓటమి ఖాయమని భావించి దేవుడు దయ అని భారం వేయడంతో వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపీల పరిస్థితి అగమ్య గోచరంగా తయారయిందన్నారు. చంద్రబాబు హయాంలో ఆదరణ పథకం ద్వారా బీసీలకు పెద్ద ఎత్తున లబ్ధి చేకూరిందని గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వం 75 వేల కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్ళించి బీసీలకు తీరని అన్యాయం చేశారని ఎద్దేవా చేశారు. రిజర్వేషన్లను 34 నుంచి 24 శాతానికి తగ్గించి బీసీలకు ద్రోహం చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు చెందిన 30 పథకాలకు పైగా ఈ వైసీపీ ప్రభుత్వం రద్దు చేయడం దుర్మార్గమన్నారు. వైసీపీ పాలనలో బీసీలకు 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని దుయ్యబట్టారు. అరాచక పాలనకు రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని, రానున్న ఎన్నికల్లో టీడీపీ జనసేన సంయుక్తంగా 175 ఎమ్మెల్యే స్థానాల్లో విజయం సాధించడంఖాయమన్నారు. రాష్ట్రంలో బీసీలకు టిడిపి కొండంత అండగా ఉంటుందని, మండపేట నియోజకవర్గంలోని బీసీ లందరికీ తాను అండగా ఉంటానని బీసీలంతా ఐక్యంగా ఉండి ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. వైసిపి పాలనలో బీసీలు ఆర్థికంగా బలహీన పడటమే కాకుండా, భౌతిక దాడులకు పాల్పడిన ఘనత ప్రస్తుత ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. బీసీ సామాజిక వర్గాల పిల్లలు విదేశాల్లో చదువుకునేందుకు నాడు చంద్రబాబు నాయుడు విదేశీ విద్య పథకం ద్వారా పది లక్షల రూపాయలు సాయం అందించడం జరిగిందని, కార్పొరేషన్ల ద్వారా రుణ సౌకర్యం కల్పించి బీసీల అభ్యున్నతికి గత తెలుగుదేశం ప్రభుత్వం పాటుపడిందన్నారు. 34 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లు 24 శాతానికి తగ్గించి 16 వేల మంది బీసీలు పదవులు కోల్పోవడానికి జగన్ రెడ్డి కారకుడని ఇటువంటి వ్యక్తికి బీసీలంతా ఐక్యంగా తగిన గుణపాఠం చెప్పి ఇంటికి సాగనంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి కమిటీ బీసీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం ఎక్కడ?

# జగన్ మోసపు రెడ్డి!

- టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం. ధారు నాయక్



అమరావతి (చైతన్యరథం): బడుగు బలహీన వర్గాల సంక్షేమమే నా ధ్యేయం అని పాదయాత్రలో మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్... ఎస్సి, ఎస్టీ, బీసీ మైనార్టీలను మోసం చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం.ధారు నాయక్ వ్యాఖ్యానించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో బడుగు, బలహీన వర్గాలకి మొండి చేయి చూపించారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి లేదని, గిరిజనులకు 16 సంక్షేమ పథకాలు రద్దు చేసి గిరిజనుల పొట్టగొట్టారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం హయంలో విద్యకు గిరిజనులు దూరమయ్యారని, ఇలాంటి దుష్ట ప్రభుత్వం ఎక్కడ లేదన్నారు. గిరిజన తండాలలో ప్రతి ఇంటికి 200 యూనిట్ వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని, అధికారంలో వచ్చాక మడమ తిప్పారని అన్నారు. 45 సంవత్సరాల నిండిన ప్రతి ఎస్టీ అక్కలకు రూ.75 వేల ఇస్తానని మాయ మాటలు చెప్పారని, ప్రమాదవశాస్తు మరణించిన ఎస్టీలకు ఐదు లక్షల బీమా కల్పిస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని అన్నారు. ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్ళీ మళ్లించారని, నామినేటెడ్ పదవులలో ఎస్టీలకు రిజర్వేషన్ కల్పిస్తా చట్టం తీసుకొస్తా అని గొప్పలు చెప్పిన జగన్... ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. గిరిజనులు సాగు చేసుకుంటున్న అడవి హక్కుల చట్టం భూములకు పట్టాలు ఇస్తా అని చెప్పి ఇప్పుడు దాకా ఇవ్వకపోవడం మాట మార్చటం కాదా అని ధారు నాయక్ ప్రశ్నించారు. ఐటీడీఏలలో అవినీతి విచ్చలవిడిగా ఉన్న ప్రశ్నించే నాథుడే లేదని, పనికిరాని ఉపముఖ్యమంత్రి రాజన్న రాజన్న దొరను వెంటనే బర్తరాఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అవినీతి మంత్రి ఉన్నా ఒకటే... లేకున్నా ఒకటే ఏమైనా ప్రశ్నిస్తే దాడులు అక్రమ కేసులు పెడుతున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ నాయకులకు ఓట్లు అడిగే నైతిక అర్హత లేదన్నారు. గత ఎన్నికలలో గిరిజనులు 87% వైసీపీకి ఓట్లు వేసి గెలిపించారని అలాంటి గిరిజనలను జగన్ మోసం చేశారని అన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీకి ఓట్లు వేయకూడదని, వైసీపీ తగిన బుద్ధి చెప్పాలన్నారు.

# చంద్రబాబు మళ్లీ సీఎం కావాలి : పరిటాల సునీత



రాప్తాడు (చైతన్యరథం): ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే ఈ రాష్ట్రాన్ని కాపాడగలరని.. లేకుంటే రాష్ట్రం అధోగతి పాలవుతుందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం నసనకోట పంచాయతీలోని గంగంపల్లి గ్రామంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు కు గ్యారెంటీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. గ్రామంలో ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులతో పాటు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మినీ మేనిఫెస్టోలోని పథకాల గురించి పూర్తిగా వివరించారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా అన్ని వర్గాలకు సంక్షేమాన్ని అందించాలనే వీటిని తీసుకొచ్చారన్నారు. ముఖ్యంగా మహిళలు, నిరుద్యోగులు, యువత, రైతులను దృష్టిలో పెట్టుకొని ఈ సూపర్ సిక్స్ పథకాలు రూపొందించారని వివరించారు. చెప్పిన మాట ప్రకారం ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. మరోవైపు వైసీపీ ప్రభుత్వ విధానాలతో రాష్ట్రం అధోగతిపాలైందని.. ప్రస్తుతం ఈ రాష్ట్రాన్ని ఎవరు కాపాడలేని పరిస్థితి ఉందన్నారు. ఎంతో అనుభవజ్ఞులైన చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం కూడా ఉందన్నారు. మోసపు మాటలతో ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.

# జగన్ను ఓడించడానికి జనం సిద్ధం... వైసీపీ బాధితులే టీడీపీకి స్టార్ క్యాంపెయినర్లు

- రజకులకు ఇస్త్రీపెట్టెలను అందచేసిన తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్



విజయవాడ (చైతన్యరథం): వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం జగన్ రెడ్డిని ఓడించడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. అదివారం అశోక్ నగర్‌లోని పార్టీ కార్యాలయంలో ఆరుగురు రజకులకు ఇస్త్రీపెట్టెలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ మొదలైందన్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన దురాగతాలకు ప్రజాకోర్టులో శిక్షపడే సమయం వచ్చిందన్నారు. ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నామని జగన్ చెబుతుంటే ప్రజలు కూడా వారిని ఓడించడానికి సిద్ధంగా ఉన్నామని చెబుతున్నారన్నారు. జగన్‌రెడ్డి అహం కారానికి, వైసీపీ అరాచక పాలనకు స్వస్తి పలికేందుకు రైతులు, యువత, ప్రభుత్వ ఉద్యోగులు అంతా సిద్ధమయ్యారన్నారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత వైసీపీ జెండా కనుమరుగువుతోందన్నారు. యుద్ధం మొదలైందని, టీడీపీ అందుకు సిద్ధమైందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు లేని కష్టాలు, ప్రజలకు జగన్మోహన్రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత వచ్చాయని ఈ విషయాలను ప్రజలు ఆలోచించాలన్నారు. వైసీపీ బాధితులే తెలుగుదేశం పార్టీకి స్టార్ క్యాంపెయినర్లు అని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ స్పష్టం చేశారు. పంట నష్టపోయిన రైతులు, ఉద్యోగాలు రాని యువత, దగా పడ్డా మహిళలు టీడీపీకి స్టార్ క్యాంపెయినర్లుగా మారి వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపిస్తారని అన్నారు. ఒకప్పుడు రూ.200లు వచ్చే కరెంట్ బిల్లు వచ్చే ఇంటికి జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.1000కి పైగా వస్తుందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు, ఆర్టీసీ బస్సు ఛార్జీలు పెంచుతూ ప్రజలను జగన్ ప్రభుత్వం దోచుకుందని అన్నారు. టీడీపీ హాయంలో అందరికి ఉచితంగా దొరికే ఇసుక ఇప్పుడు సామాన్యులకు అందనంత ధరకు చేరిందన్నారు. ధరలు భారీగా పెంచి ప్రజల్ని దోచుకుంటున్నారని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించడం ఖాయమన్నారు.

## జగన్ రెడ్డిని ఓడించేందుకు జనం సిద్ధం

**◆ టీడీపీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య**



జగ్గయ్యపేట (చైతన్యరథం): [illegible]

## జగన్ పాలనలో ప్రజలు విసిగిపోయారు

**◆ మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వైసీపీ మైనార్టీ నేతలు**



సత్తెనపల్లి (చైతన్యరథం): [illegible]

## అసలు సిసలైన రాయలసీమ ద్రోహి జగన్ మోహన్ రెడ్డి

- ◆ అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత ఎప్పుడో కోల్పోయావు
- ◆ అవినీతి అధికారులతో స్నేహబంధం... భూ దందా నిలయంగా రాయచోటి
- ◆ మండిపడ్డ రాయచోటి టీడీపీ ఇన్‌ఛార్జ్ రమేష్ కుమార్ రెడ్డి



రాయచోటి (చైతన్యరథం): [illegible]

## జగన్మోహన్ రెడ్డి..! అరాచక పాలన చూసిన ప్రజలు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెబుతారు

**◆ మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు**



మచిలీపట్నం (చైతన్యరథం): [illegible]

## జమ్మలమడుగులో పార్టీలోకి చేరికలు



జమ్మలమడుగు (చైతన్యరథం): [illegible]

## మైదుకూరులో పార్టీ కార్యాలయం ప్రారంభం



మైదుకూరు (చైతన్యరథం): [illegible]


బాబు ష్యూరిటీ
భవిష్యత్తుకు గ్యారెంటీ
ఉచిత బస్సు ప్రయాణం
మహిళలందరికీ టికెట్టులేని
ప్రయాణ సౌకర్యం